13.3.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 11 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**ఇండ్ల స్థలం అమ్మబడును**

నెల్లూరు టౌన్, ఎ.సి. నగర్ సమీపంలోని వేణుగోపాల స్వామి కళాశాల నూతన భవనము సమీపంలో వున్న ఎ.7.28 సెంట్లు ఒక ప్లాటు మరియు 6.00 ఎకరముల వేరొక ప్లాటు అమ్మబడును. కావలసిన వారు సంప్రదించండి

**యం. వినోద్**, 429, లక్ష్మీపురం, నెల్లూరు, ఫోన్:329152



# వరమాల వాజ్‌పేయికే

భారతదేశ నూతన ప్రధానిగా బిజెపి నాయకుడు అటల్ బిహారివాజ్‌పేయి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈనెల 13తేదిన హోలీ పండుగ కావటం వల్ల ఎంపిలంతా సొంత ఊర్లకు ప్రయాణం కట్టడంతో బహూశా 15తేది ఆదివారం నాడు వాజ్‌పేయి ప్రమాణ స్వీకారోత్సవం జరగవచ్చు. 12వ లోక్‌సభలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానందున ప్రభుత్వ ఏర్పాటుకు ఎవరిని పిలవాలన్న అంశంపై రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఆచి తూచి అడుగేస్తున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చూస్తే లోక్‌సభలో అతి పెద్ద పార్టీగా, కూటమిగా అవతరించిన బిజెపికే తొలుతగా ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలి. అయితే గతంలో ఇదే మాదిరిగా బిజెపికి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇస్తే సభలో మెజారిటీ నిరూపించుకోలేక పోవటాన్ని రాష్ట్రపతి పరిగణనలోకి తీసుకొని మరోసారి ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్త పడ్డారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సాధారణ మెజారిటీ ఉన్నట్లు ముందుగానే ఆయా పార్టీల మద్దతుగల సాక్ష్యాధార పత్రాలను సమర్పించాల్సిందిగా రాష్ట్రపతి బిజెపిని కోరారు. ఈ మేరకు బిజెపి తన మిత్రుల వద్ద నుంచి మద్దతు కూడగట్టిన పత్రాల సేకరణకు తలమునకలై వుంది. తమిళనాడులో జయలలిత చివరి నిముషంలో షరతులతో కూడిన 'మెలిక' పెట్టడం వల్ల మిత్రపక్షాల లేఖల్ని రాష్ట్రపతికి సమర్పించడంలో జాప్యం జరిగింది. కేంద్ర మంత్రి వర్గంలో సుబ్రమ్మణ్య స్వామికి ఆర్థిక మంత్రి పదవి ఇవ్వాలన్నది ఆ మెలిక సారాంశం. జయలలితను బుజ్జగించి ఆమె మద్దతు లేఖను కూడా తీసుకొని వాజ్‌పేయి రాష్ట్రపతిని కలువనున్నారు. దీంతో పాటుగాని తమ మద్దతును తెలుపుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరుతూ వాజ్‌పేయి రాష్ట్రపతికి లేఖ సమర్పిస్తారు. ఈ లేఖ అందుకున్న వెంటనే రాష్ట్రపతి భవన్ నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా వాజ్‌పేయిను కోరుతూ అధికారిక వర్తమానం జారి అవుతుంది. మొత్తం మీద మిత్రుల డిమాండు అలకలు, మెలికలు వంటి ఆరంభ విఘ్నాలను దాటుకుంటూ అధికార పరమాల అందుకోటానికి వాజ్‌పేయి ముస్తాబవు తున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ నుంచి కానీ, ఫ్రంట్ నుంచి కానీ ఎటువంటి ప్రతిపాదన కనుచూపు మేరలో లేకపోవటంతో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు లాంఛన ప్రాయమైంది. *

# కాంగ్రెస్ పీఠంపై సోనియా?



కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇమేజ్‌ను తెచ్చేందుకు అధ్యక్ష పదవి సోనియా గాంధీకి అప్పగించటానికి రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం కేసరి రాజీనామా వల్ల సోనియాగాంధీకి మార్గం సుగమమైంది. వృద్ధ నాయకుడు కేసరి వల్ల కాంగ్రెస్ పార్టీకి ఒరిగిందేమీ లేదని భావించిన పార్టీ వర్గాలు ఒత్తిడి చేయటంతో అయిష్టంగా వున్నా రాజీనామాకు కేసరి తల ఒగ్గారు. కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటవుతున్న దృష్ట్యా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడింది. సీతారాం కేసరి అవసరమైనప్పుడు సమయోచితంగా స్పందించక పోవటం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీని దూరం చేసుకోవటం, తమిళనాడులో జయలలితతో పొత్తు పెట్టు కోవటంలో విఫలమవడం, కర్ణాటకలో పొత్తుకు రామకృష్ణ హెగ్డే సుముఖత చూపినా తాత్సారం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ఈ మూడు రాష్ట్రాలతోపాటు ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్‌తో సఖ్యత నెరపి ఉంటే కాంగ్రెస్ పరిస్థితి మరొక రకంగా ఉండేది. కర్ణాటక, పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడులో గనక చాకచక్యంగా వ్యవహరించి ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీ కనసం 200 స్థానాలు సంపాదించి ఉండేదన్న అభిప్రాయం వుంది. అలాగే మిత్రపక్షాలను కలుపుకుంటే మెజారిటీ సాధించడం ఏమంత కష్టమయ్యేది కాదు. అయితే జరిగింది మరొకటి. ముఖ్యమైన వ్యక్తులను, పార్టీలను దూరం చేసుకోవడం వల్ల ఈరోజు కాంగ్రెస్ ఏకాకిగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వుండాల్సి వచ్చింది. కాంగ్రెస్‌కు ఈ మాత్రం స్థానాలైనా వచ్చాయంటే అదీ సోనియా ప్రచారం వల్లనేనన్నది బహిరంగ రహస్యం. ఇప్పటికైనా పార్టీని బలోపేతం చేయకపోతే బిజెపి ప్రలోభాలకు పార్టీ చీలికలు పేలికలయ్యే ప్రమాదం లేకపోలేదు. ఈ కారణంగా పార్టీకి సమర్థమైన నాయకత్వం అవసరమని గుర్తించి సోనియాను అధ్యక్ష పీఠంపై కూర్చో బెట్టడానికి కేసరి చేత రాజీనామా చేయించారు. *

# నారీ నారీ నడుమ వాజ్‌పేయి

కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయటంతోనే బిజెపి సమస్యలు తీరిపోవు. 'మిత్రుల' సహకారం వున్నంత కాలం ఫరవాలేదు. కానీ ఆ స్నేహం కాస్తంత గాడి తప్పితే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుంది. పాపం వాజ్‌పేయి పరిస్థితిని తలుచుకొంటే జాలివేస్తోంది. బిజెపి ప్రభుత్వాన్ని కొమ్ముగాస్తున్న ప్రధాన మిత్రుల్లో జగమొండి 'జయమ్మ' ఒకరైతే, ఫైర్ బ్రాండ్ 'మమతమ్మ' మరొకరు. వీరిద్దరూ ఇద్దరే. సొంత ప్రయోజనాల కోసం మడమతిప్పని ఈ ధీరవనితలతో నెట్టుకు రావడం అంత సులువేమీ కాదు.







ప్రభుత్వం ఏర్పాటుకు ముందే జయమ్మ తన మనసులోని మాట బైట పెట్టింది. కాశీ మజిలీ కథల్లో ఫలానా వాడి తలకాయ కావాలని కోరినట్లు తమిళనాడులో డిఎంకె సర్కారును పడగొట్టి తనకు పట్టం కట్టాలని జయలలిత 'చిన్న' కోరిక కోరింది. తనవల్ల బిజెపి సర్కారు నిలబడు తున్నప్పుడు "ఈమాత్రం" చిన్న కోరికను తీర్చలేరా? అని జయలలిత ఆశించటంలో తప్పు లేదేమో కానీ బిజెపి సర్కారుకు ముందున్న ముప్పంతా అందులోనే వుంది. డిఎంకె సర్కారును ఏ కారణం చూపి డిస్మిస్ చేస్తారు. ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ప్రయోగాలు ఇప్పటికే రెండు సార్లు బెడిసికొట్టాయి. అప్పట్లో అన్యాయమని గొంతెత్తి రచ్చ చేసిన బిజెపి ఇప్పుడు అధికారంలోకి వచ్చి అదే పని చేస్తుందా? ఒకవేళ అలా చేస్తే జనం హర్షిస్తారా?

కొరవ 11వ పేజీలో

# దుర్గాప్రసాద్ ఇక గోడమీద "బల్లే"

గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ పరిస్థితి పార్లమెంటు ఎన్నికల తర్వాత మరింత దయనీయంగా తయారయ్యింది. ఇవే తన ఆఖరు ఎన్నికలని సిపిఎం అభ్యర్థిని గెలిపించమని ఆయన పలుసభల్లో ప్రజలను ప్రాధేయపడ్డా, గూడూరు ఓటర్లు కరుణ చూపలేదు. వాగ్దానాలు చేయడం మినహా వాటిని నిలబెట్టు కోవడంలో విఫలమైన దుర్గాప్రసాద్ అంటే సామాన్య ప్రజలతో పాటు, పార్టీ కార్యకర్తలలోకూడా తీవ్ర అసంతృప్తి ప్రబలి వుంది. ప్రచారంలో మొదటి నుంచి వెనుకబడ్డ దుర్గాప్రసాద్ పనితీరుపై పలువురు తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయానికి ఫిర్యాదు చేయగా, కౌంటింగ్ తీరుతెన్నులు చూసే బాధ్యతను మునిసిపల్ ఛైర్మన్ సునీల్ కుమార్‌కు అప్పజెప్పారు. ఈ చర్య దుర్గాప్రసాద్‌ను మరింత రగిలిపోయేలా చేసింది. గూడూరులో ఇక నుండి పార్టీ కార్యక్రమాలు చేపట్టే బాధ్యత మునిసిపల్ ఛైర్మన్‌కు అప్పగిస్తే బాగుంటుందన్న వాదన పార్టీ వర్గాలలో వినిపిస్తూంది. ఇదే గనుక జరిగితే దుర్గాప్రసాద్ గూడూరు రాజకీయాల్లో 'జీరో' గాక తప్పదు.

### మైనార్టీల ఓట్లు మెజార్టీ తెచ్చిపెట్టాయి

పార్లమెంటు ఎన్నికల్లో గూడూరు అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి 14,878 ఓట్లు మెజారిటీ వచ్చింది. గతంలో కన్నా బిజెపి గూడూరులో ఎక్కువ ఓట్లు సాధించడం వల్ల, కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తగ్గిందనాలి. బిజెపి గెలుస్తుందన్న భయంతో ముస్లింలు, క్రిస్టియన్లు తమ ఓట్లను పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి వేయడం వల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిన నియోజకవర్గాల్లో గూడూరు రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలసికట్టుగా ప్రచారం చేయడం, శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ చేసిన ప్రత్యేక ప్రచారం కూడా పనబాక లక్ష్మి విజయానికి దోహద పడ్డాయని చెప్పవచ్చు. గూడూరులో

## జిల్లావార్తలు

కౌంటింగ్ జరిగిన రోజు ఉత్సాహపూరిత వాతావరణం నెలకొనింది. ప్రతి రౌండులో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాగా, సిపిఎం, బిజెపి అభ్యర్థులకు లభిస్తుండిన ఓట్ల మధ్య స్వల్ప తేడా ఉండడమే దీనికి కారణమనాలి. సిపిఎం అభ్యర్థి స్వర్ణలత కౌంటింగ్ రోజు గూడూరు వైపు కన్నెత్తి చూడలేదు. బిజెపి అభ్యర్థి బాలకొండయ్య వచ్చినా ఆయన కేవలం ఆ పార్టీ ముఖ్య ఏజెంటుతో మాత్రమే మాట్లాడి వెళ్లిపోయారు. శ్రీమతి పనబాక లక్ష్మి కౌంటింగ్ కేంద్రంలోని ప్రతి కార్యకర్తను పలుకరించ పోవడంతో వారంతా ఉబ్బితబ్బిబ్బులై పోయారు.

### అల్లూరు ముస్లింల గోడు ఎవరికి పట్టదా?

అల్లూరు నియోజక వర్గంలో గణనీయమైన సంఖ్యలో ముస్లిం లున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వాగ్దానం చేయడమే గాని ఒక్క పనిని చేసి పెట్టడం లేదని వాపోతున్నారు. అల్లూరులో కూలీపనులు, టైలరింగ్ పనులు చేసుకొంటూ పలువురు పొట్టపోసు కొంటున్నారు. సంవత్సరాల తరబడి వీళ్లకు ఇళ్లస్థలాలు ఇప్పిస్తామని, పక్కా గృహాలు కట్టిస్తామన్న సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నేతలు చేసిన వాగ్దానాలు నీటిమూటలుగా మిగిలాయి. ఎక్కువ సంఖ్యలో ముస్లింలు నివాస ముంటున్న తూర్పు, పడమర ముస్లిం వీధుల్లో కనీస సౌకర్యాలు లేవు. రోడ్లు ఇసుక దొంకలుగా మారి వున్నాయి. సరైన డ్రైనేజి సౌకర్యం లేదు. ముస్లింల చిరకాల కోర్కైన కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అల్లూరులోని వెంకన్న గుంట వద్ద నున్న 200 అంకణాల స్థలాన్ని పంచాయితీ కేటాయించింది. దీని నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్న ఎమ్మెల్యే జక్కా వెంకయ్య, ఈ విషయాన్ని మరచిపోయి నట్లుంది. తూర్పు ముస్లిం వీధిలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే వాగ్దానం చేశారు. ఈ వాగ్దానాలతో పాటు ఇళ్లస్థలాలపై కూడా ముస్లింలు ఆశపెట్టుకొని వున్నారు. వీరి ఆశలు నిరాశ కావల్సిందేనా?



ఇందిరాభవన్‌లో హ్యాండ్‌లూమ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సతీమణి జ్యోతిష్మతి

# అనాథగా మిగిలిన పూర్‌హౌస్

వెంకటగిరిలో అనాథలకు, దిక్కులేని వారికి ఆశ్రయం కల్పించి పోషించే నిమిత్తం 1883లో పూర్‌హౌస్ అనే శరణాలయాన్ని రాజాలు స్థాపించారు. 20 మంది అనాథలకు వసతి కల్పించే స్థాయి నుంచి మొదలై, 250 మంది వుండే వరకు ఈ శరణాలయం తరువాత విస్తరించ బడింది. కలిచేడు గ్రామంలోని ఈనాం భూములపై వచ్చే ఆదాయంతో ఈ సంస్థ నడిపేట్లు రాజాలు తగిన ఏర్పాట్లు చేశారు. కాని ఈనాం భూముల చట్టం వచ్చాక ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. రాజాలు కొంతకాలం తమ స్వంత పెట్టుబడితో ఈ శరణాలయాన్ని నడిపి తరువాత పూరకుండి పోయారు. భూములను స్వాధీనం చేసుకొన్న ప్రభుత్వం పూర్‌హౌస్ నిర్వహణను మాత్రం మర్చిపోయింది. దీనివల్ల వెంకటగిరి ప్రాంతంలోని ముసలి, ముతక దిక్కులేని వాళ్లలా వీధుల పాలవుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేగా వున్న వి.వి.ఆర్.కె. యాచేంద్ర ఈ సంస్థను తిరిగి తెరిచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

### బంగారుపేట వీధులు మట్టిమయం!

వెంకటగిరి పంచాయితీని ఆనుకొని వున్న బంగారుపేట గ్రామంలోని వీధులు అత్యంత అధ్వాన్న స్థితిలో వున్నాయి. గ్రామంలో ఏ వీధికి సక్రమమైన రోడ్డు లేదు. కాని తెలుగుదేశం నాయకులు నివసించే వీధిలో మాత్రం ఇటీవల సిమెంటు రోడ్డును

తొరవ 8వ పేజీలో



## శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పదవిలో వున్నా లేకున్నా, ప్రజాసేవకు అంకితమైన కార్యదీక్షా దక్షులు

**శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు**

బాపట్ల పార్లమెంటు సభ్యునిగా అసామాన్య రాజకీయ చతురతతో అఖండ విజయం సాధించిన శుభసందర్భంలో వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

**పురిణి శ్రీనివాసులు**, నెల్లూరు

# నెల్లూరు ముచ్చట్లు

## నిరీక్షకుడు

### మంత్రి చంద్రమోహన్‌రెడ్డి

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 11తేది నెల్లూరు వచ్చి అటు పిమ్మట నెల్లూరు వెళ్లారు. 12తేది జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్నారు. 13తేది మళ్లీ సర్వేపల్లిలో పర్యటించారు. 14తేది మద్రాస్ వెళ్లి తిరిగి నెల్లూరు వచ్చి, 15తేది రైలెక్కి హైదరాబాద్ వెళతారు.

### మంత్రి పరసారత్నం

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖా మంత్రి పరసా రత్నం 11తేది నుంచి 15తేది వరకు జిల్లాలో వుంటారు. 12తేది జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్నారు.నియోజక వర్గంలో పర్యటిస్తారు.

### రోడ్లమంత్రి

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రైన ఎస్వీ సుబ్బారెడ్డి 11తేది రాత్రి నెల్లూరు వచ్చారు. 12తేది జిల్లా అభివృద్ధి సమావేశంలో పాల్గొని, 13తేది విజయవాడ బయలు దేరి వెళ్లారు. ఎస్వీ సుబ్బారెడ్డి ఓపిగ్గా కర్నూల్ నుంచి వచ్చి ప్రతి సమావేశంలో పాల్గొనడమే గాని ఆయన చేసిన తీర్మానాలు కార్యరూపం దాల్చడం లేదు. కర్నూల్ మంత్రినన్నా అధికారులు పెద్దగా పట్టించు కోలేదు.

### బదిలీకి కలెక్టర్ సిద్ధం?

జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు తనకు తానుగానే బదిలీకి సిద్ధమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీనికోసం బహుశా 16తేది నుంచి ఆయన సెలవుల్లోకి వెళుతున్నారు. ఆయన బదిలీకి ఐదు శాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఇది వరకే రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. లోక్‌సభ ఎన్నికలయ్యాయి. కాబట్టి మంత్రి ఈసారి గట్టిగా ప్రయత్నించే లోపే తనకు తానుగానే బదిలీ చేయించు కోవాలన్న నిర్ణయానికి కలెక్టర్ వచ్చినట్లుంది. డాక్టర్ సాంబశివరావు జిల్లాకు వచ్చి రెండేళ్లకు పైగా అయ్యింది. నల్గొండలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై, నెల్లూరు వచ్చిన ఆయన జన్మభూమి పనులను బ్రహ్మాండంగా చేపట్టి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టారు.

### కోలుకున్న వివేకా

దరిదాపులు మూడు నెలలు బెడ్‌రెస్ట్ తీసుకొని, అనారోగ్యం నుండి కోలుకొని 11తేది మునిసిపల్ ఆఫీసులో ఛైర్మన్ వివేకానందరెడ్డి కాలుపెట్టారు. నెల్లూరు మునిసిపాలిటీకి కొరకరాని కొయ్యలా తయారైవున్న విజయమహల్ గేటు వద్ద నిర్మాణంలో వున్న బ్రిడ్జి, ఎండాకాలం పూర్తయ్యే లోపల పూర్తయ్యేట్లు చూస్తానని, ఈ సందర్భంగా కౌన్సిలర్లతో తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హామీ ఇచ్చారాయన.

### అమెరికాకు డాక్టర్ జెవి సుబ్బరాయుడు

కావలి జవహర్ భారతి మాజీ కరస్పాండెంట్ డాక్టర్ జెవి. సుబ్బరాయుడు



అమెరికాలోని తెలుగు ఫోరం ఆహ్వానంపై రెండు నెలల పర్యటనకు 11తేది బయలు దేరివెళ్లారు. చికాగో, న్యూజెర్సి, బోస్టన్ నగరాలలో ఏర్పాటు చేసే సభల్లో ప్రాచీన తెలుగు సాహిత్యం, రామాయణ ప్రబంధాలపై ప్రసంగించా రాయన.

### మహిళల చీట్లాట!

నెల్లూరు విద్యుత్ శాఖలో పనిచేసే ఒక డి.ఇ. ఇంట్లో మహిళలు కొందరు చీట్లాడు తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకొన్నారట. పోలీసులు దాడి చేసిన సమయానికి 50వేల రూపాయల ఆట జరుగు తుండిందట. ఎస్పీ ఫోను చేయడంతో మహిళలను పోలీసులు వదిలేసి, డబ్బులు మాత్రం పట్టు కొచ్చు కొన్నారట. మగవాళ్లు లెక్కలేనంత సంపాదిస్తుంటే ఇంట్లో వాళ్లు గమ్మున కూర్చోలేక పోతున్నారు... ఏం చేద్దాం.

### రాజమోహన్‌రెడ్డి కోరిక నెరవేరుతుందా?

రాష్ట్రం నుంచి రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో తనకు సీటు కేటాయించమని ఒంగోలులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన రాజమోహనరెడ్డి ముఖ్యమంత్రిని కోరినట్లు వినికిడి. ముఖ్యమంత్రి మాట మేరకు రెండుసార్లు ఒంగోలు నుంచి పోటీ చేసి తాను ఆర్థికంగా నష్టపోయిన విషయం ఆయనకు కూడా తెలుసునని, తనని ముచ్చటగా మూడోసారి ఓడించిన వారికి పోటీగా ఒంగోలులో అభివృద్ధి పనులు చేయాలంటే పదవి అవసరమని రాజమోహనరెడ్డి భావిస్తున్నారట. వున్నవి ఐదు రాజ్యసభ సభ్యత్వాలు; అవి రాజమోహనరెడ్డి వరకు వచ్చి ఆయన కోరిక నెరవేరుతుందా?

### పాదిలేటి వెంకట స్వామిరెడ్డి మరణం

జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రముఖంగా పాల్గొన్న, స్వాతంత్ర్య సమర యోధుడు వెంకటగిరి మాజీ శాసనసభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామి రెడ్డి (84) 9తేది కాళహస్తిలో మరణించారు. ఈయన అంత్యక్రియలు 11తేది ఆయన స్వగ్రామం డక్కిలి మండలంలోని పలుగోడులో జరిగాయి. 1944లో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూ నాయకునిగా ఎదిగిన వెంకటస్వామి రెడ్డి అక్కడ నుంచి వెను తిరిగి చూడలేదు. 1952 నుంచి రెండు సార్లు వెంకటగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వెంకటగిరి సమితి అధ్యక్షునిగా, శాసన మండలి సభ్యునిగా పనిచేశారాయన. వెంకటగిరి రాజకీయాలు చాలా రోజులు పాదిలేటి చుట్టూ తిరిగాయి. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిని కాళహస్తిలో నిలబెట్టి గెలిపించిన ఘనుడాయన. వెంకటగిరి చరిత్రలో చిరస్మరణీయుడైన వ్యక్తి వెంకటస్వామిరెడ్డి. వారి కుటుంబానికి మా సానుభూతి.

### మరణం

నెల్లూరు స్వాగత్ హోటల్ ప్రొప్రయిటర్ గువ్వల శ్రీనివాసులు రెడ్డి (52) స్వల్ప అనారోగ్యంతో 9తేది మరణించారు. ఆయనకు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు. వారు కుటుంబానికి మాసానుభూతి.

### సోమశిల కాలువలు మూసేస్తున్నారు

కావలి కాలువ మరమ్మత్తు పనులు చేయడానికి వీలుగా సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన ఉత్తర, దక్షిణ కాలువలు మార్చి 31తేది నుంచి మూసేస్తున్నారు. ఈ కాలువల క్రింద పంటలు వేయవద్దని జిల్లా కలెక్టర్ రైతులను కోరుతున్నారు.

* * *


**లీజు / అమ్మకం**

*నెల్లూరు - కోడూరుకు దగ్గర తారురోడ్డు సౌకర్యం, తోటలకు పనికివచ్చు పొలం, ఫిల్టరు పాయింట్లు, కరెంటు సౌకర్యం కల్గినది.

*రొయ్యల పెంపకానికి పనికివచ్చు పొలం కండ్లేరు వద్ద వున్నది. లీజుకు గాని అమ్మకానికి గాని ఇవ్వబడును.

వివరాలకు

**ఫోన్ : 327354**


## అశ్రుతర్పణం

## శ్రీ గువ్వల శ్రీనివాసులురెడ్డి

ప్రొప్రైయిటర్, హోటల్ స్వాగత్, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, నెల్లూరు



9.3.98 తేది స్వర్గస్తులైనారు. వారులేని లోటు మాకెవ్వరూ తీర్చలేనిది. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

19.3.98 తేది బేస్తవారం - నెల్లూరు, గాంధీనగర్‌లోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య: **జయలక్ష్మి**

| | | | |
|---|---|---|---|
| కుమారుడు: | **సుమంత్** | కుమార్తె: | **శిరీష** |
| తమ్ముడు: | **సుధాకరరెడ్డి** | మరదలు: | **విద్యావతి** |
| అక్క: | **భారతి** | బావలు: | **ఎస్. గురుమూర్తిరెడ్డి** |
| చెల్లెలు: | **లక్ష్మి - ఉష** | | **ఎల్. రంగారెడ్డి** |
| | | | **టి. చంద్రశేఖర రెడ్డి** |



# శుభాకాంక్షలు

కాంగ్రెస్ తల్లికి ప్రియసుతుడు
సింహపురి సీమకు అభిమాన పుత్రుడు
మాకు అత్యంత ఆప్తుడు
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ
పునరుజ్జీవనానికి నిరంతరం
కృషి చేస్తున్న

## శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

ఎన్ని ఆటంకాలెదురైనా చలించక
బాపట్ల పార్లమెంటు సభ్యుడుగా
అఖండ విజయం సాధించిన
శుభసందర్భంలో
నా హృదయపూర్వక శుభాకాంక్షలు

**తుంగా దయాకర రెడ్డి**

స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు

నూతన ప్రారంభం

# శ్రీ సాయి డయాబిటీస్ సెంటర్

సాయిబాబా మందిరం ప్రక్కన, ట్రంకురోడ్డు,
నెల్లూరు. ఫోన్: 329572

ముహూర్తం

1998 మార్చి 15వ తేది ఆదివారం ఉదయం 10 గం.లకు

క్లినిక్ ప్రారంభకులు

**డాక్టర్ ఎ. రామచంద్రన్**

M.D.,Ph.D.,MNAMS.,FICP.,
(డైరెక్టర్, డయాబిటీస్ రిసర్చి సెంటర్ &
ఎం.వి. హాస్పిటల్ - డయాబిటీస్, చెన్నై)

ఓ.పి. ప్రారంభకులు

**డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి**

M.D.
(రిటైర్డ్ కమీషనర్,
ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్)

లాబొరేటరి ప్రారంభకులు

**డాక్టర్ శోభన్ రామచంద్రన్**

Ph.D.,
(Head of Dept. of Patient Education &
Asst. Director
M.V. Hospital for Diabetes & DRC., Chennai)

భారతదేశంలో ప్రసిద్ధి చెందిన M.V. Hospital for Diabetes మరియు Diabetes Research Centre, Madras లో మొట్టమొదటిసారిగా మూడు సంవత్సరముల Research Course పూర్తిచేసిన Dr. C. Mallikarjun, M.B.B.S., M.D.R.C., ఆధ్వర్యంలో అన్ని ఆధునిక పరికరములతో అందరికీ అందుబాటులో షుగర్ వ్యాధికి సంబంధించిన అన్ని పరీక్షలు చేసి చికిత్స చేయబడును.

మిత్రులు, శ్రేయోభిలాషులు,
సోదర డాక్టర్లు ప్రారంభోత్సవానికి
విచ్చేసి జయప్రదం చేయ ప్రార్థన.



డాక్టర్ సి. మల్లికార్జున్
M.B.B.S., M.D.R.C.,

Shanti Ads, Nlr, Ph: 330873



తల్లి కామాక్షీ
ఆశీర్వచనంతో
పదిహేడేళ్ళపాటు
నెల్లూరీయుల సుందర
భవన నిర్మాణాలకు
అతి తక్కువ ధరకు
స్వచ్ఛమైన స్టీలు,
సిమెంటు అందజేసి
మా వంతు కృషి చేశాం.
ఇక ముందు కూడా మీ సేవ
చేయగలమని ఈ 18వ
పుట్టినరోజునాడు
సవినయంగా మనవి
చేస్తున్నాం!

**సింహపురీయుల సేవలో పునీతులం!**
**ఆదరించిన వారందరికీ అభివందనం!!**



మార్చి 12 మాకు పుట్టినరోజు



# కామాక్షి స్టీల్స్

ట్రంకురోడ్డు, నెల్లూరు - 3, ఫోన్స్: 331389, 327687,

**హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు**

జి.సి., జి.పి., బి.పి., తార్‌స్టీల్స్, ఆంగిల్ అయిరన్, ఛానల్స్, ఫ్లాట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి. భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు సిమెంటు అందుబాటైన ధరకు సప్లయి చేయుట మా ప్రత్యేకత.

నెల్లూరు జిల్లా డంప్ స్టాకిస్టులు :- కేశోరామ్, అజంతా సిమెంట్ (బిర్లా తయారి)


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore